## జేసీ ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన యాడికి టిడిపి నాయకులు



యాడికి, మే 25(అనంత ప్రభ)
తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం తాడిపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యాడికి మండల టిడిపి నాయకులు తమ వంతు కర్తవ్యంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన కోడూరు నీలకంఠరెడ్డి, నరసింహచౌదరి, చందు, ఫిరోజ్, కుళ్లాయిలకు యాడికి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, వాగ్దేవి హైస్కూల్ కరస్పాండెంట్ శివప్రసాద్ రెడ్డి రక్తదానం చేసిన దాతలకు ప్రశంస పత్రాలు అందజేశారు.

## మినీ మహానాడులో పాల్గొన్న యాడికి టిడిపి నాయకులు



యాడికి, మే 25(అనంత ప్రభ
తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పిలుపుమేరకు ఆదివారం తాడిపత్రి పట్టణంలో జరిగిన మినీ మహానాడులో టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాదాల అనిల్, పరిమి చరణ్, విశ్వనాథ్, తిరంపురం నీలకంఠ, కోడూరు నీలకంఠారెడ్డి, జల్లా గంగిరెడ్డి తదితర యాడికి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు జెసి అభిమానులు పాల్గొన్నారు. ఆదివారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి జన్మదినము సందర్భంగా యాడికి మండల టిడిపి నాయకులు జెసి ప్రభాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## గాంధీ బజార్లో సిసి రోడ్ నిర్మాణం



ఉరవకొండ, మే 25(అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలోని గాంధీ బజారులో సిసి రోడ్ నిర్మాణ పనులు చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా గాంధీ బజార్లో రోడ్డు అధ్వానంగా ఉండడంతో టిడిపి నాయకులు కృషి వలన నిర్మాణం పనులు పూర్తయి రోడ్డు సుందరంగా కనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పీ. కేశవ్, అల్లా బకాష్. తదితరులు పాల్గొన్నారు. ఈ కేడి ఫోటో రైట్ అప్. గాంధీ బజార్లో సిసి రోడ్డు వేస్తున్న దృశ్యం.

## రోడ్డు ప్రమాదంలో హెచ్ఎంటీవీ జర్నలిస్ట్ మృతి



ఉరవకొండ, మే 25 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం హెచ్ఎంటీవీ జర్నలిస్ట్ బోయ నాగరాజు ఆదివారం రాత్రి బుధగవి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈయన విశాలాంధ్ర దినపత్రికలో విలేక రిగా కూడా పనిచేశారు. జర్నలిస్ట్ కాకముందు ఏ ఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా పనిచేసే మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి పనులు ముగించుకొని ఇంటికి తిరిగి ప్రయాణంలో మోటార్ సైకిల్ కి బర్రె ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈయన మృతి పట్ల సీనియర్ జర్నలిస్టులు మాలపాటి శ్రీనివాసులు, బాలచంద్ర, బాలరాజు, మారన్న, బి,రమేష్, హరి, వామపక్ష నాయకులు శివన్న, మధుసూదన్ నాయుడు వారి కుటుంబానికి ప్రాగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే మృతిచెందిన నాగరాజు కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. మృతి చెందిన జర్నలిస్ట్ నాగరాజు

## మాస శివరాత్రి సందర్భంగా శ్రీ గుండు నాగప్ప స్వామికి ప్రత్యేక పూజలు



కూడేరు, మే 25 (అనంత ప్రభ)
కూడేరు మండలం కొర్రకోడు, చోళసముద్రం గ్రామాల మధ్య వెలసినటువంటి అతి పురాతన శ్రీ గుండు నాగప్ప స్వామి దేవస్థానం నందు మాస శివరాత్రి సందర్భంగా ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు స్వామివారికి అభిషేకం మరియు విశేష పూజ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలు యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని అనంతరం తీర్థ ప్రసాదం వితరణ చేయడం జరిగింది. పిదప స్వామి వారికి అన్న సంతర్పణ, మంగళ హారతి తీర్థ ప్రసాదములు వితరణ అనంతరం
ఈడిగ పెద్దింటి రామన్న ఉమ్మడి కుటుంబం సభ్యులతో స్వామి వారికి అన్న సంతర్పణ నైవేద్యం సమర్పణ మరియు సాయంత్రం 6.00 గంటల నుండి స్వామి దర్శనము అనంతరం ఆలయ సన్నిధిలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మరియు 7:00 గంటల నుండి చోళసముద్రం , మరియు కొర్రకోడు గ్రామ భక్తుల భజన బృందంచే ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు.

## యాడికిలో ఘనంగా తిరంగా ర్యాలీ





యాడికి, మే 25(అనంత ప్రభ)
ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని యాడికి మండల కేంద్రంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. భారత త్రివిధ దళాలు ప్రధాని మోదీ నిర్ణయాలకు సంఘీభావం ప్రకటిస్తూ కూటమి నాయకులు గ్రామ ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నుండి పలు వీధుల గుండా జెండాలు చేత పట్టుకొని భారీ త్రివర్ణ పతాకంతో దారి పొడవునా భారతమాతకి జై, జై జవాన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాడికి ఎస్ఐ వెంకటరమణయ్య,టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పరిమి చరణ్, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, బిజెపి మండల కన్వీనర్ వద్ది రాజశేఖర్, పొట్టే గంగాధర్, అనిత, గంగవరం పవన్ కుమార్, కోడూరు నీలకంఠరెడ్డి, పామిశెట్టి రఘు, తిరంపురం లక్ష్మయ్య, వెలిగండ్ల ఆదినారాయణ తదితర కూటమి నాయకులు మరియు ఆర్యవైశ్య సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్ లో అడ్మిషన్లు పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



ఉరవకొండ, మే 25(అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ ఎస్టీ, ఎస్సీ, బిసి, హాస్టల్ లో ఆవరణలో హరితదివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్ విలేకరుల సమవేశం నిర్వంచారు. బి. మోహన్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ హాస్టల్ కు వంద ఆడ్మిషన్లుకు అనుమతి ఉంది కాని అడ్మిషన్లు సంఖ్య వార్డెన్లు నిర్లక్ష్యం వల్ల 50%అడ్మిషన్లు పూర్తి కావడం లేదని అనంతపురం జిల్లాలో గడిచిన 2024-2025,విద్యా సంవత్సరంలో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో పామిడి ఎస్సీ, హాస్టల్ లో 11,అడ్మిషన్లు గుత్తి బాయ్స్ హాస్టల్లో 18, జిల్లాలో నీ ప్రతి హాస్టల్లో 10,20,అడ్మిషన్లు కంటే భర్తీ చేయడం లేదని వార్డెన్లు నిర్లక్ష్యం వల్లే భర్తి కావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వార్డెన్లు పై చర్యలు తీసుకుని వందశాతం అడ్మిషన్లు భర్తి చేసేలా చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భాస్కర్ రాజు, గోపి బాబు, గోపీచంద్ విజయ్ అంజి రాము ,ధరణి కుమార్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు. ఈ కేడి ఫోటో రైట్ అప్. విలేకరులతో మాట్లాడుతున్న మోహన్ .

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



ఉరవకొండ, మే 25(అనంత ప్రభ)
బెళుగుప్పలో విషాదం నెలకొంది. అప్పులబాధ తాళలేక మంజునాథ్ (45) అనే రైతు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మంజునాథ్ తనకున్న ఏడెకరాల పొలంతోపాటు అన్నదమ్ముల పొలాలను కౌలుకు తీసుకుని సాగు చేసేవాడు. అయితే వ్యవసాయంలో వరస నష్టాలతో అప్పులు భారంగా పరిణమించాయి. తనకున్న ఏడు ఎకరాల భూమిని విక్రయించి కొంతమేర అప్పులు తీర్చాడు. ఇంకా అప్పు ఉండడంతో.. ఈ నెల 21న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. సెల్ఫోన్ స్విచాఫ్ చేశాడు. అదే రోజు తన ఇంటికి కొద్ది దూరంలోనే ఖాళీగా ఉన్న బంధువుల ఇంటి బాత్ రూమ్ లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అటువైపు ఎవరూ చూడకపోవడంతో సకాలంలో గుర్తించలేకపోయారు. మృతదేహం కుళ్లి దుర్వాసన రావడంతో అటుగా వెళ్లినవారు గుర్తించి.. కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారమిచ్చారు. భార్య పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోవ డంతో వైద్యులను గ్రామానికే పిలిపించి అక్కడే పోస్టుమార్టం చేయించారు. మృతునికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు

## శింగనమల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నియోజకవర్గ కమిటీ



శింగనమల, మే 25(అనంత ప్రభ
మహాజనత పద్మసి అవార్డు గ్రహీత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు మేరకు ఈ సమావేశం నిర్వహించడం జరిగినది సభా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు జలాలపురం ఓబులేసు
ముఖ్య అతిథులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప
విశిష్ట అతిథులు ఎం ఈ ఎఫ్ తాలూకా అధ్యక్షులు నల్లప్ప డాక్టర్ రాము ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర హాజరయ్యారు
మహా జననేత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్నఆదేశాల ప్రకారం భవిష్యత్తులో ఏ పులుపునిచ్చిన విజయవంతం చేయడానికి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చదువుకునే మేధావులు యువకులు భాగస్వామ్యం చేయడానికి నూతన కమిటీ ఎన్నిక
ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నియోజకవర్గ కమిటీ
అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ సింగనమల నరేంద్ర, ఎం ఎస్ పి అధ్యక్షులు వెంకటాపురం కిరణ్, ఉపాధ్యక్షులు సిపురం చిన్న, ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నాగలింగ , అధికార ప్రతినిధి కల్లమడి పవన్, ప్రధాన కార్యదర్శులు కే నాగేంద్ర పి నాగేంద్ర, కార్యదర్శిలు రఘురాం, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మంజు,కార్యదర్శి అంజి, ఎన్నుకోవడం జరిగినది
ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు నరసింహల సింగనమలఅధ్యక్షులు సురేష్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## శ్రీనివాసులు సాగుచేసిన 5 ఎకరాల వేరుశెనగ పంట నీట మునిగిపోయింది..




శింగనమల, మే 25(అనంత ప్రభ
శ్రీ పయ్యావుల కేశవ్ ఏపీ రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు, గౌరవ శ్రీ నిమ్మలరామానాయుడు నీటిపారుదల శాఖా మంత్రి..ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం..వారికి...
అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామానికి చెందిన రైతు పథకమూరు శ్రీనివాసులు కాంట్రాక్టర్, ఇంజనీర్ల వల్ల నష్టపోయిన అంశం గురించి... సార్, మంత్రి నమస్కారం... రాకెట్ల గ్రామంలో ని సర్వే నంబర్ 282-1బి లో పి. శ్రీనివాసులు 5 ఎకరాల వేరుశెనగ పంట సాగు చేసారు.. పొలానికి సమీపంలో హంద్రీనీవా కాలువ వెళుతోంది.ప్రస్తుతం కాలువ విస్తరణ పనులు జరుగుతున్నాయి...ఇటీవల వర్షానికి కాలువలో నీరు చేరాయి..కాంట్రాక్టర్ సరిగ్గా శ్రీనివాసులు పొలం వద్దే గండికొట్టి కాలువ నీరు పొలంలోకి వదిలారు.దీని వల్ల శ్రీనివాసులు సాగుచేసిన 5 ఎకరాల వేరుశెనగ పంట నీట మునిగిపోయింది.. బావి కూడా నీట మునిగింది.. మూడు లక్షలకు పైగా నష్టం వచ్చింది.పొలం నీటిలోనే ఉంది..ఈ విషయంలో తమరు తగిన విధంగా స్పందించి ఇందుకు బాధ్యులు అయిన కాంట్రాక్టర్ /ఇంజినీర్ల పై తగిన చర్యలు తీసుకొని శ్రీనివాసులకు న్యాయం చేయాలని మనవి చేసుకుంటున్నాను. సి. జాఫర్ సిపిఐ జిల్లా కార్యదర్శి అనంతపురం జిల్లా

## గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి ఆధ్వర్యంలో తెదేపా సభ్యత్వ కార్డుల పంపిణీ



కూడేరు, మే 25 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం గ్రామం నందు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు చొరవతో గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజప్ప ఆధ్వర్యంలో ఆదివారం రోజు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులను పంపిణి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాఘం కేశన్న, వడ్డే రాజు,సుద్దుల గోవిందు ఏరికిల ఈశ్వరయ్య, బలిజ శ్రీనివాసులు,ఈడిగ విశ్వనాధ్ ఈడిగ పాండురంగ,రాము, తిప్పయ్య,ముత్యాలప్ప,సద్దల విష్ణు, మాగం చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సభ కార్యక్రమంలో పాల్గొన్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు, మే 25 (అనంత ప్రభ)
అనంతపురం పట్టణంలోని సుదీర్ఘంగా 29 సంవత్సరాలు పాటు ఆకాశవాణిలో, 3 సంవత్సరాల టూరిజం డిపార్ట్మెంట్లో బాధ్యతలు నిర్వహించి , ఈనెల 31న పదవి విరమణ చేయుచున్న నాగేశ్వర్ రెడ్డి ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సభ లో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో వారు అందించిన సేవలను కొనియాడారు. గత 32 సంవత్సరాలుగా చేసిన సేవలు మరువలేనివని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఉరవకొండ, మే 24 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామం నందు శనివారం రోజున తండ్రి కీర్తిశేషులు నారాయణరెడ్డి, తనయుడు రవీంద్రారెడ్డి కి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి నివాళులు అర్పించారు. రాకెట్ల నారాయణరెడ్డి చిన్ననాటి నుండి గ్రామాల్లో జరుగుతున్నటువంటి అసమానతలు పట్ల ప్రజల కోసం ఉద్యమాల బాట పట్టిన నారాయణరెడ్డి, తనయుడు రవీంద్రారెడ్డి లు ప్రజాసేవకే అంకితమై ప్రజల కోసం ప్రాణాల సైతం త్యాగం చేసిన రాకెట్ల నారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి లకు మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి నివాళులు అర్పించారు.

## వివాహా శుభ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



రాప్తాడు, మే 25 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం అనంత రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామానికి చెందిన బోనగిరి నలపరెడ్డి కుమారుడు జయచంద్ర రెడ్డి వివాహానికి రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## అమ్మవార్లకు బోనాలు సమర్పించిన దాసరి ఫ్యామిలీస్



యాడికి, మే 25(అనంత ప్రభ )
యాడికి మండల కేంద్రములోని శ్రీ పెద్దమ్మ తల్లికి మరియు సంత మార్కెట్ లోని శ్రీ చౌడేశ్వరి అమ్మవార్లకు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పట్టు చీరల వ్యాపారవేత్త దాసరి పాండు కుమారుడు దాసరి జగదీష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. పూజా కార్యక్రమాల్లో చింతా ఓబుల కొండయ్య, దాసరి కృష్ణ, కాల్వ శ్రీనివాసులు, పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి, డిస్టిక్ మెడికల్ వింగ్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ కుండా లక్ష్మీనారాయణ పలువురు ప్రముఖులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం దాసరి ఫ్యామిలీస్ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు